17 వ

సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,2 ఆగస్టు 2024




# వెలుగు రాకముందే పింఛన్లు పంపిణీ : జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్ న్యూస్:** నిరుపేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ పథకం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి తెలిపారు. గురువారం సూర్యోదయానికి ముందే స్థానిక అశోక్ పిల్లర్ రోడ్ లో నివసిస్తున్న పింఛను దారులకు పింఛన్ సొమ్ము జిల్లా కలెక్టర్ కె .వెట్రి సెల్వి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు,చేనేత కార్మికులు,కల్లుగీతకార్మికులు ,మత్స్యకారులు ఒంటరి మహిళలు ,చర్మకారులు ,డప్పు కళాకారులు తదితర 11 రకాల లబ్ధిదారులకు పింఛన్ల డబ్బు పెంచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రత పంపిణీ కార్యక్రమం ద్వారా సరికొత్త అధ్యాయానికి నాంది పలికిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి డాక్టర్ విజయరాజు ఆర్డిఓ,ఎన్ ఎస్ కె ఖా జవల్లి, డిప్యూటీ తాసిల్దార్ గాయత్రి, సచివాలయ సిబ్బంది ,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి ఎత్తిపోతల పూర్తి చేస్తాం

**- రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తాం - మల్లవల్లి పారిశ్రామిక వాడకు మళ్ళీ పూర్వవైభవం**





**ముసునూరు,మేజర్న్యూస్ :** చింతలపూడి ఎత్తిపోతల పథకంను త్వరలో పూర్తిచేసి నూజివీడు ప్రాంత రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు గృహ నిర్మాణం శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ముసునూరు మండలం కాట్రేనిపాడు గ్రామంలో గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికి వెళ్లి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిపి పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్థ సారథి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులపై గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో రాష్ట్రాన్ని నాశనం చేసిందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన వాటిలో ప్రధానమైన అయిదు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు నిర్ణయించుకున్నారని, వాటిలో చింతలపూడి ఎత్తిపోతల పథకం కూడా ఒకటని మంత్రి చెప్పారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు ఈ రోజు నుంచే మళ్లీ ప్రారంభిస్తున్నామని, నూజివీడు ప్రాంతంలో నాగార్జునసాగర్ కు సంబందించిన కాలువలు ఇప్పటికే ఉన్నందున చింతలపూడి ఎత్తిపోతల పథకం త్వరలో సాగునీరు అందించి నూజివీడు ప్రాంత రైతుల సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందిస్తామని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో మల్లవల్లిలో పారిశ్రామికవాడ ఏర్పాటులో అశోక్ లేలాండ్ వంటి దిగ్గజ కంపెనీలు తమ పరిశ్రమలని ఏర్పాటు చేశాయని కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో అవి మన రాష్ట్రాన్ని వీడి వెళ్లిపోయాయి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో మళ్లీ మల్లవల్లిలో పరిశ్రమలఏర్పాటుకు అంగీకరించాయి అన్నారు.మంత్రి వెంట జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి,ఆర్డీఓ వై.భవానీశంకరి, తహసీల్దార్ ఎమిలీ కుమారి, డివిజినల్ పంచాయతీ అధికారి సుందరి, ఎంపిడిఓ పద్మావతి,ఈఓ పి ఆర్డీ ఎస్.వి.శ్రీనివాసరావు, అర్డబ్ల్యూఎస్ ఏఈ సత్యప్రసాద్,సర్పంచ్ జి.సుహాసిని ,జెడ్పిటిసి ప్రతాప్, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లాలో 98 శాతం పెన్షన్లు పంపిణీ



**ఏలూరు/ఉంగుటూరు,మేజర్న్యూస్ :** ఏలూరు జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ గురువారం సాయంత్రానికి 98 శాతం పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టిఆర్ భరోసాపింఛను పథకము కింద జిల్లాలోని ఆగస్టు నెల పింఛను చెల్లింపులు 2,66,867 మంది ఫించన్ దారులకు 113.99 కోట్ల రూపాయిలు పంపిణీ చేయవలసి ఉండగా 1వ ఉదయం 6 గంటల నుండి ప్రారంభం అయ్యాయని, సాయంత్రం నాటికి 2,59,063 ఫించన్లు పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ చెప్పారు.జిల్లాలో రెండు లక్షల 66 వేల 867 మందికి 113.99 కోట్లు నగదుపంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు.గురువారం ఉంగుటూరు, పాతూరు గ్రామాల్లో పింఛన్లు సూర్యోదయానికి ముందే ఇంటింటికి నగదు పంపిణీ కార్యక్రమంలో ఉంగుటూరు నియోజకవర్గ శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజుతో కలిసి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ సొమ్మును పింఛన్ దారులకు అందజేయడం జరిగింది.ఏ కారణం చేతైనా ఆగస్టు ఒకటో తేదీన పింఛను తీసుకొని వారికి రెండవ తేదీన అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉంగుటూరు శాసనసభ్యులు పత్సకుట్ల ధర్మరాజు మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉండి ఆర్థిక స్థితిలేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని చెప్పడానికి 3వేల పింఛన్‌ను 4వేలకు పెంచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి డాక్టర్ విజయ రాజు ఏలూరు ఆర్డీవో ఎన్.ఎస్.కె. ఖాజావలి ఎంపీడీవోలు,శర్మ స్వర్ణలత,డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బైకు పై తిరుగుతూ పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్న్యూస్:** పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ద్విచక్ర వాహనంపై పర్యటిస్తూ గురువారం ఉదయం పింఛన్ లు పంపిణీ చేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ స్వయంగా అందరినీ పలకరిస్తూ ద్విచక్ర వాహనంపై తిరగడంతో పలువురు ఆశ్చర్యంగా చూస్తూఎమ్మెల్యేఅంటే ఇలా ఉండాలని కొనియాడారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఉదయం 6 గంటలకే 85% పింఛన్ల పంపిణీ పూర్తి చేసామని ఎమ్మెల్యే బాలరాజు పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో ప్రజలకు ఎటువంటికష్టంరాకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే మండలంలోని పలు గ్రామాలలో కూటమి నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు. వీరితోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శిగడ్డమణుగురవికుమార్పలువురునాయకులు పాల్గొన్నారు.

## ఉదయాన్నే ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

**- మాజీ మంత్రి,ఆచంట ఎమ్మెల్యే పితాని**



**పోడూరు,మేజర్న్యూస్:** తెల్లవారు జాము నుండి సచివాలయ సిబ్బంది ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసేందుకు వృద్ధులు వికలాంగులు వితంతువులకు ఇంటి దగ్గరే పింఛన్లు పంపిణీ చేశారని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. గురువారం పోడూరు మండలం పండిత విల్లూరు తూర్పు పాలెం గ్రామపంచాయతీలో ఎన్టీఆర్భరోసా పింఛన్లపంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ వాలంటీర్లు వ్యవస్థ ద్వారా ఎంతో మేలు జరుగుతుందని గతంలో భావించామని ఎన్నికల సమయంలోవారివిశ్వరూపం బయటపడిందని వైసీపీ కార్యకర్తల వాలంటీర్ ముసుగులో పనిచేసి అరాచకాన్ని సృష్టించారనిఅన్నారు. దీంతో వాలంటీర్ వ్యవస్థ పై సదాభిప్రాయం కోల్పోయామని సచివాలయ సిబ్బందితో వాలంటీర్లు చేసే మూడు రోజుల పనిఒకేరోజులో చేయించిన ఘనత కూటమికే దక్కుతుందని అన్నారు. పేదల అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇల్లు నిర్మించే బాధ్యతప్రభుత్వంతీసుకుంటుందనిపితాని సత్యనారాయణ అన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన ఎంపీ మహేష్



**ఏలూరు,మేజర్న్యూస్:** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్వాగతించారు. ఎస్సీ వర్గాకరణకు ముందు నుంచి కట్టుబడి ఉంది సీఎం చంద్రబాబు అని తెలియజేసారు. దశాబ్దాలపోరాటానికి న్యాయం జరిగిందన్నారు. అణగారిన వర్గాల అలుపెరుగని యోధుడు మందా కృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపారు. వర్గీకరణకు కట్టుబడిన ఎన్డిఏ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడికి పుట్టా మహేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# ప.గో.జిల్లాలో 97.50 శాతం పింఛన్లు పంపిణీ

**- 2,31,874 మందికి రూ.97.26 కోట్లు పంపిణీ**





**భీమవరం,మేజర్న్యూస్ :** జిల్లాలోపెన్షన్లపంపిణీ తొలిరోజున 97.50 శాతం పింఛన్లు అందజేయడం జరిగిందని, 2,31,874 మంది లబ్ధిదారులకు కాను 2,25,800 మందికి పింఛన్లు అందజేయగా,ఇంకా 6,074 ముందుకి పింఛన్లు అందజేయాల్సి ఉందని, ప్రభుత్వం వయ వృద్ధులు,దివ్యాంగులకు పెన్షన్‌మొత్తాన్ని అధికంగా పెంచి ఆసరాగా నిలిచిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం స్థానిక మారుతినగర్ 7వవార్డు లెప్రసీకాలనీ నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో కుష్టు వ్యాధిగ్రస్తులకు, వయో వృద్ధులకు, దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగాపెన్షన్లను అందజేశారు.తొలుతకుష్టివ్యాధిగ్రస్తులు పిల్లి ఆనంద ˊరావు,పులిమి గురవయ్య, దివ్యాంగులైన సిహెచ్.వెంకటేశ్వర్లు, కలిదిండి నాగరాజుల కు 6వేల రూపాయలు చొప్పున, వృద్ధురాలు గంధం భద్రమ్మకు 4వేల రూపాయలను జిల్లా కలెక్టర్ పింఛన్లను అందజేశారు.

**- లెప్రసీ కాలనీవాసులకు మౌలిక వసతులు -** పింఛన్ల పంపిణీ అనంతరం లెప్రసీ కాలనీలోని ప్రతి గృహానికి జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్లి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, కాలనీలో వారికి ఉన్న ఇబ్బందులపై ఆరా తీశారు. పిల్లల్ని బడికి పంపుతున్నారా, పిల్లలు చదువుకుంటున్నారాఅని అడిగి తెలుసుకున్నారు.మీరు చదువుకోకపోయినా కనీసం మీ పిల్లలకైనా మంచి చదువు చదివించాలని కోరారు.కొంతమందికి ఇళ్ళులేవని,మరుగుదొడ్లు ఇబ్బందిగా ఉన్నాయని కలెక్టర్‌కు కాలనీవాసులు తెలపగా, వెంటనే మున్సిపల్ కమిషనర్ ను ఆదేశిస్తూ గృహాల అవసరం ఉన్న ప్రతి ఒక్కరిని ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, సహాయ కమిషనర్ ఏ.శ్రీవిద్య, ఏపీవో పెన్షన్స్ టి.మురళీకృష్ణ, డిప్యూటీ తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.18 కోట్లతో మామిడి మార్కెట్‌లో మౌలిక సదుపాయాలు

**- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**



**నూజివీడు,మేజర్న్యూస్ :** రూ.18 కోట్లతో నూజివీడు మామిడి మార్కెట్కి మౌళిక సదుపాయాలు, రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారధి. బుధవారం మధ్యాహ్నంమార్కెట్‌యార్డులో ట్రేడర్స్ మరియు మార్కెటింక్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్రగృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఈ సమావేశంలో మార్కెటింగ్‌డిప్యూటీఎక్సిక్యూటివ్ఇంజినీర్ మల్లేశ్వరరావు తో ప్లాన్ ఆఫ్ యాక్షన్ అంచనా విలువ యార్డు డ్రాయింగ్ మ్యాప్ పరిశీలించిన మంత్రి. ఆయన మాట్లాడుతూ వచ్చే మామిడి సీజనకి పూర్తి మౌలిక సదుపాయాలతో కూడిన కూడిన మామిడి మార్కెట్ యార్డ్ ను అగ్రికల్చర్ మార్కెటింగ్ యార్డ్ కు అనుసంధానం చేస్తూ పూర్తి సదుపాయాలతో కూడిన యార్డును పూర్తి చేస్తామని తెలిపారు దేనియొక్క అంచనా విలువ సుమారు 18 కోట్లు ఉంటుందని తెలిపారు సుమారు 41 వేల మీటర్ల సువిశాలమైన మార్కెటింగ్ యార్డులో 2 షెడ్స్ మరియు మామిడి రైతులకు సదుపాయాల కోసం 70 షాప్స్ లారీ కాట,సి,సి,రోడ్లు,షెడ్స్,సకల సదుపాయాలతో నూజివీడు మామిడి మార్కెటింగ్ కు కావలసిన మౌలిక సదుపాయలన్ని రానున్న మామిడి సీజనకి పూర్తిచేస్తామని మంత్రి తెలిపారు.ఈకార్యక్రమంలో మార్కెటింగ్ సెక్రటరీయూ,మహాలక్ష్మి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లేశ్వరరావు, ఎ,ఈ, శ్రీనివాస్, ట్రేడర్స్ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లి తల్లిపాలతోనే తల్లి,బిడ్డకు రక్షణ : జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్న్యూస్ :** గురువారం భీమవరం ఏరియా హాస్పిటల్‌లో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా జరిగిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు పడితే బిడ్డతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. అమృతంలా పని చేసే తల్లిపాలు కనీసం ఆరు మాసాలు వరకు బిడ్డకు అందజేయాలని ఆమె అన్నారు.

తల్లి పిల్లలనుకని పెంచిసమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దటంలో తల్లి పాత్ర అద్భుతమైనదన్నారు. అటువంటి తల్లులు బిడ్డలకు పాలు ఇవ్వడంలో అపోహలు తొలగి పుట్టిన గంటలో పాలు ఇవ్వడం వల్ల బిడ్డకు తల్లికి కలిగే ప్రయోజనాలు గురించి అవగాహన చేసుకోవాలన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. అమృతంలా పనిచేసే తల్లి పాలు బిడ్డకు ఆరు నెలలు అందిస్తే అవసరమైన పోషకాలు బిడ్డకు అందుతాయని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి.మహేశ్వరరావు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డలకు టీకాల మాదిరిగా పనిచేస్తాయని, పిల్లలు దృఢత్వముగా ఆరోగ్యంగా పెరుగుతారని అన్నారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి పి.సుజాత రాణి మాట్లాడుతూ తల్లి బిడ్డకు ఏ సమయంలో పాలు ఇవ్వాలి, ఏ భంగిమలో ఇస్తే మంచిది అని క్షేత్రస్థాయిలోకి వెళ్లి మా శాఖ సిబ్బంది ద్వారా తెలియజేయడం జరుగుచున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిపాలు వారోత్సవాలులో భాగంగా వాటి ఉపయోగాలు తెలిపే సమాచారం గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.విమాధవి కళ్యాణి,శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, వైద్యులు డా.ప్రవీణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రికార్డుల పరిరక్షణకు తగు జాగ్రత్త చర్యలు : జెసి



**ముసునూరు,మేజర్న్యూస్ :** ప్రభుత్వ రెవిన్యూ కార్యాలయాలలో రికార్డుల పరిరక్షణకు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. ముసునూరు తహసీల్దార్ కార్యాలయంలోని రికార్డుగది, కార్యాలయ ఆవరణను గురువారం జేసీ పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, కార్యాలయ రికార్డుల భద్రతను పరిరక్షించేందుకు 24 గంటలపాటుసిబ్బందికి షిఫ్టులవారీగా విధులు కేటాయించాలని ఆదేశించారు. అనంతరం ముసునూరులోని రేషన్ షాప్‌ను ఆకస్మిక తనిఖీ చేసి, రేషన్ పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. జేసీ వెంట తహసీల్దార్ ఎమిలీ కుమారి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకేసారి పింఛను పెంచిన ఘనత చంద్రబాబుదే



**బుట్టాయిగూడెం,మేజర్న్యూస్ :** విడతల వారీగా కాకుండా ఒకేసారి పింఛను పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కిందని తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు నల్లూరి కృష్ణమోహన్ తెలిపారు. మండలంలోని కృష్ణాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ని కృష్ణమోహన్ చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఫించన్లు పెంచి పేద ప్రజలను ఆర్థికంగాఆదుకొంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలగర రాము,కైగాల సూరిబాబు, జనసేన పార్టీ నాయకులు వెట్టి మాధవ్, పదం కడియ, మంగ బాబు, గోపి తదితరులున్నారు.

## నర్సాపురం,మొగల్తూరు మండలాల్లో పెన్షన్లు పంపిణీ



**నరసాపురం,మేజర్న్యూస్:** పట్టణంలోని 12,18వ వార్డులు మండలంలోని సీతారామపురం, మొగల్తూరు మండలంచింత రేవు, మొగల్తూరు, సచివాలయం-1లో సామాజిక పెన్షన్లను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పంపిణి చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ నెలలో ఒకటో తారీకున వికలాంగులు, వృద్ధులు, వితంతులు తదితరులను ఆదుకోవాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వంపెన్షన్లు అందిస్తుందన్నారు.గత ప్రభుత్వం మాటలు చెప్పిప్రజలను మోసం చేసిందని, ఈ ప్రభుత్వంచేతలరూపంలోప్రజలను ఆదుకుంటుందన్నారు. పెన్షన్‌లపైఆధారపడి లక్షలాది కుటుంబాలు జీవిస్తున్నాయని వారికి ఒకటో తారీఖునఖచ్చితంగాడబ్బులుఅవసరం అని,అది గమనించిన రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో అందజేసి ఆదుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు తదితరులు పాల్గొన్నారు.



# వరి, మొక్కజొన్న అమ్మిన పోలవరం రైతులకు న్యాయం చేయాలి

**– జిల్లా ఎస్పీకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లేఖ**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** పోలవరం మండలంలో 137 మంది రైతుల నుండి వరిధాన్యం, మొక్కజొన్న పంట కొనుగోలు చేసిన ఏజంట్ రూ.3.50 కోట్లు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నట్టు వార్తల వచ్చిన నేపథ్యంలో ఢిల్లీలో పార్లమెంటు సమావేశాల్లో తీరిక లేనప్పటికిని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పందించారు. ఏలూరులోని తన కార్యాలయ సిబ్బందిని అప్రమత్తం చేసి నివేదిక తెప్పించుకున్నారు. అనంతరం రైతులకు న్యాయం చేయాలని, దోషులపైన తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లేఖ వ్రాశారు.

# గొందిలో పెన్షన్లు పంపిణీ చేసిన దేశం నేత నాగేశ్వరరావు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని గొంది గ్రామంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటలో భాగంగా పెన్షన్ వృద్ధులకు 4000, వికలాంగులకి 6000, దయాలసిస్ వారికి 10,000లను గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎర్రంశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఒకటో తారీఖున 6 గంటల నుండి పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఒక్క రోజులోనే పెన్షన్లు అందించటం చారిత్రాత్మక విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోపెదపాటి శాంతరాజు, టిడిపి,జనసేన బిజెపి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సొంత నిధులతో బస్సు షెల్టర్‌కు మరమ్మతులు

**– అసంపూర్తిగా ఉన్న బస్టాండ్‌కు మోక్షం కల్పించనున్న బాలరాజు**

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ప్రయాణికులకు సరైన బస్టాండ్ లేక ఇబ్బందులు పడుతున్నమనే విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బస్ షెల్టర్ మరమ్మతులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ఎంత ఖర్చు అయినా తాను భరిస్తానని ముందుకు వచ్చారు.

అయితే వారితోపాటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ ఒక అడుగు ముందుకు వేసి తన సొంత ఫౌండేషన్ "జిఎస్ఎం "ఫౌండేషన్ ద్వారా గడ్డమణుగు సత్యనారాయణ, పసుపులేటి సూర్యనారాయణ పేరున తాను కూడా సహకారం అందిస్తాననిచెప్పారు. అనుకున్నట్లు మరమ్మత్తు పనులను వెనువెంటనే వారు దగ్గర ఉండి పనులు ప్రారంభించారు.ఎక్స్ ప్రెస్ బస్ స్టేజ్ ఏర్పాటు చేస్తాం. మండల కేంద్రం నుంచి సుదూర ప్రాంతాలకు వెళ్లేవారికి ఎక్స్ ప్రెస్ బస్సులు స్టేజ్ లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని, జీలుగుమిల్లిలో ఎక్స్ ప్రెస్ బస్ స్టేజ్‌ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే బాలరాజు స్పందించి ఆర్టీసీ ఉన్నత అధికారులతో మాట్లాడటంతో ఎక్స్ ప్రెస్ బస్సు స్టేజ్



కల్పిస్తామని అధికారుల నుంచి హామీ వచ్చినట్లు తెలిపారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, అనిల్, మధు, బుట్టాయిగూడెం ప్రెసిడెంట్ బుచ్చిరాజు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వాలంటీర్లను అడ్డుపెట్టుకుని జగన్ అరాచక పాలన

**– మాజీ మంత్రి,ఆచంట ఎమ్మెల్యే పితాని**

**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** వాలంటీర్లు అడ్డుపెట్టుకుని జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అరాచక పాలన సాగించారని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మండిపడ్డారు. గురువారం ఉదయం పెనుమంట్ర మండలం నెలమూరు ఆలమూరు గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు లేకపోతే ఇంటింటికి పింఛన్లు అందించలేనని హైకోర్టుకు సీఎస్ జవహర్ రెడ్డి చెప్పి కొందరికి బ్యాంకులోను జమ చేసి మరికొందరికి క్యాంపుల ద్వారా పంపిణీ చేశారని ఎద్దేవా చేశారు. నేడు వాలంటీర్లు లేకపోయినా సచివాలయ సిబ్బంది ఒక్క రోజులోనే పూర్తిస్థాయిలో పింఛన్లు పంపిణీ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.

– ఆలమూరులోనూ అరాచక పాలన –గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆలమూరులో అరాచక పాలన సాగిందని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులకు ఇళ్ల స్థలాలు ఎంపిక పింఛన్ల పంపిణీ రేషన్ కార్డులు వివిధ సంక్షేమ పథకాలు అందకుండా స్థానిక నేతలు అడ్డుకున్నారని మండిపడ్డ పితాని సత్యనారాయణ. తమ పార్టీకి ఓటు వేయలేదని



అక్కసుతోనే అర్హులైన వారికి సంక్షేమ పథకాల అందకుండా అనేక ఇబ్బందులు పెట్టారని పింఛన్ కావాలంటే ఆయన దగ్గరికి వెళితేనే తప్ప వచ్చే పరిస్థితి లేదని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మేనపు రెడ్డి వెంకటరమణ ఎంపీడీవో పి.పద్మజ టిడిపి మండలాధ్యక్షుడు తమనంపూడి శ్రీనివాసరెడ్డి కడలి ఏడుకొండలు గుర్రి పరమేశ్వర రావు,బండి బాలకృష్ణ పూర్ రెడ్డి దుర్గారావు నాగేంద్ర కుమార్ వెలగలబుల్లి రామిరెడ్డి,చింతపల్లి రామకృష్ణ తెలుగు మహిళా అధ్యక్షురాలు గుడిమెట్ల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గుండుగొలను వంతెన నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** ఉంగుటూరుశాసనసభ్యులు పి ధర్మరాజు. ఏలూరు కాలువపై నిర్మాణం జరుగుతున్న వంతెన పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు సిరిబత్తిన కొండబాబు, ఎం.కాళీబాబు వంతెననిర్మాణం త్వరితగతిన పూర్తికాని కారణంగా గ్రామస్తులతో పాటు కొల్లేరు ప్రాంత గ్రామాలకు చెందిన ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి వివరించారు. ఈ నేపథ్యంలో వారి చొరవతో రాకపోకలకు అనువుగా కాలువ గట్టును అభివృద్ధి పరిచిన కార్యక్రమం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉంగుటూరు శాసనసభ్యులు మాట్లాడుతూ,వంతెన నిర్మాణం 70 శాతంపూర్తిఅయిందని మిగిలిన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గుండుగొలను కేంద్రంగా పనిచేస్తున్న సమగ్ర రక్షిత మంచినీటి పథకం ద్వారా మండలంలోని కొల్లేరు ప్రాంత గ్రామాలకు తాగునీటి సరఫరా ఇబ్బంది లేకుండా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం

**– పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** రాష్ట్రం ఐదేళ్లపాటు అన్ని రకాలు గా విచ్ఛిన్నమై ప్రజల జీవన విధానం దుర్భరంగా మారిన తరుణంలో రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని గణేష్ నగర్ వద్ద పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఐదేళ్లపాటు వాలంటీర్లతో ఇంటింటికి పింఛన్ల పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర ఖజానాను వారి స్వార్థపూరితంగా వాడుకున్నార న్నారు. పట్టణంలో నాలుగు కోట్ల 20 లక్షల విలువచేసే పింఛన్లను అధికారులే స్వయంగా ఉదయం 9 గంటలకే 90 శాతం పైగా పూర్తి చేశారన్నారు. ఇటు వ్యాపార వర్గాలను, నిరుపేదలను, అన్ని వ్యవస్థలను జగన్ సర్కార్ నిర్వీర్యం చేసిందన్నారు. ఇంత జరిగినా దేవుడు మన రాష్ట్రానికి మేలు చేయాలనే తలంపుతో కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి



సర్కార్ అధికారంలోకి రావడం శుభ పరిణామం అన్నారు. ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, పించన్ దారులు పాల్గొన్నారు.

## సామాజిక పింఛన్లు సద్వినియోగం చేసుకోవాలి



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** సామాజిక పింఛన్లు లబ్ధిదారులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన సామాజిక పింఛన్లు ముదినేపల్లి మండలంలో పలువురు ఎన్డిఏ నాయకులు పంపిణీ చేశారు. మండలంలో 9023 మంది పింఛనుదారులకు 3 కోట్ల 82 లక్షల 57 వేలు పంపిణీ చేస్తున్నట్లు ,మధ్యాహ్నం నాటికి 92 శాతం పూర్తి చేసినట్లు ఎంపీడీవో ఎన్ మురళీగంగాధరరావు తెలిపారు. పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు చల్లగుళ్ళ శోభనాద్రిచౌదరి , కొడాలి వినోద్ ,వీరంకి వెంకటేశ్వరరావు,చలసానిజగన్మోహన్రావు , ఈడ్పుగంటి శ్రీనివాస్,దావు నాగరాజు,పరసా విశ్వేశ్వరరావు ,నారగాని చిరంజీవి,బొంగు రవికుమార్, మోటేపల్లి ఆంజనేయప్రసాద్ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం సేవలు

**– కలెక్టర్,ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే**



**భీమడోలు, మేజర్‌న్యూస్:** పారిశుధ్య పరిరక్షణతో పాటు, గ్రామపంచాయతీకి అదనపు ఆదాయ వనరుగా మారిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని, ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి కోరారు.

ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాస్థాయిలో ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలో కలెక్టర్ గురువారం ప్రారంభించారు. దీనిలో భాగంగా భీమడోలు మండలంలోని భీమడోలు, పాతూరు, గుండుగొలను గ్రామాలలో పర్యటించి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజుతో కలిసి ప్రారంభించారు. టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు భీమడోలులో ప్రారంభమైన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి టి.ఎస్.విశ్వనాథ్, భీమడోలు ఎంపీడీవో స్వర్ణలత చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పనితీరు గురించి కలెక్టర్ కు వివరించారు. ఇదే క్రమంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో పనిచేసే కొందరు క్లాప్ మిత్రాలు తమకు గత కొన్ని నెలల కాలంగా జీతాలు రావడం లేదని కలెక్టర్ దృష్టికి తేగా స్పందించిన కలెక్టర్ తక్షణమే వాటి చెల్లింపుకు ఆదేశాలను జారీ చేశారు. కార్యక్రమంలో డిఆర్‌డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ రాజుతో పాటు పలువురు జిల్లాస్థాయి డివిజనల్ స్థాయి అధికారులు కూటమికి చెందిన వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైనా ఆగిరిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు గురువారం గ్రామ సర్పంచ్ చవటపల్లి లక్ష్మి విక్టర్ బాబు అధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమములు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిహెచ్. శేఖర్ (ఈవోపిఆర్డి) ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమములను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఈ వో బి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బడేటి చంటి ఆదేశాలతో 5వ డివిజన్లో పెన్షన్లు పంపిణి



**ఏలూరు, మేజర్ న్యూస్: ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన** ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లని ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అదేశాలతో స్థానిక 5 వ డివిజన్ లో ఉదయం 6 గంటలకు పంపిణి చేసినట్లు రాష్ట్ర టిడిపి రాష్ట్ర కార్యదర్శి,ఐదవ డివిజన్ ఇంచార్జి దాసరి ఆంజనేయులు తెలిపారు. శాస్త్రీ కాలనీ, నాగేంద్రకాలనీ, రిక్షా కాలనీ, చెంచు కాలనీ, వినాయక నగర్ లలో పెన్షన్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బూత్ కన్వీనర్‌లు రెడ్డి ఈశ్వరరావు,పెదకం శెట్టి, దాలి రాజు, కంపా విటల్, పరసా రాంబాబు, ప్రసాద్, బుల్లబ్బాయి, గంగాధర్ రావు, రమణ, తదితరులు పాల్గొన్నా ఈ.కార్యక్రమంలో ఇంచార్జ్ తెదేపా రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం పార్టీ మూల సిద్ధాంతం అందులో భాగంగానే ఎమ్మెల్యే చంటి ఆదేశానుసారం 50 డివిజన్లో ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసినట్టు తెలిపారు.

# మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం అండ

**– ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**

**నర్సాపురం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లో పనిచేస్తున్న పారుశుధ్య కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు వర్షాకాలం, రానున్న సీతాకాలందృష్ట్యా రెయిన్ కోట్స్ పంపిణీ చేశారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా సెప్టిక్ ట్యాంక్ క్లినింగ్ నూతన వాహనాన్ని ప్రారంభించారు.

అనంతరంఎమ్మెల్యేనాయకర్ మాట్లాడుతూ, కరోనా కాలంలో పారిశుధ్య కార్మికుల సేవలు అమోఘమని, ఏ విపత్తు సంభవించినా, సేవలకు ముందు వరుసలో ఉండేది వారేనని, పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బర్రె శ్రీవెంకటరమణ, వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని,కౌన్సిలర్‌లు తోట అరుణ,బొమ్మిడి సూర్యకుమారి, భారతి సురేష్, సిర్రా కాంతమ్మ, కార్మిక సంఘ నాయకులు నెక్కంటి సుబ్బారావు, జనసేన నాయకులు



వలవలనాని,పోలిశెట్టిసాంబ,బొమ్మిడి కృష్ణమూర్తి, ఒలేటిదేవీ ప్రసాద్,గుబ్బల మార్రాజు, సంగాని రాజు,ఆకన చంద్రశేఖర్, నిప్పులేటి తారక రామారావు, గన్నాబత్తుల ప్రసాద్,మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు,శానిటేషన్ సిబ్బంది,మున్సిపల్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొంగలొస్తున్నారు జాగ్రత్త

**– చేపలు,రొయ్యల చెరువులే టార్గెట్ – లోపించిన నిఘా నేత్రం**

**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ఎక్కడ విన్న చోరీల సంభాషణ రాత్రి పలానా చెరువు వద్ద ఇంజన్లు , ఫ్యాన్ సెట్ మోటార్లు,గేదెలు ,గొర్రెలు ,ట్రాక్టర్ టైర్లు ఈ విధంగా దొంగతనాలు జరగడంతో ముదినేపల్లి పోలీస్ స్టేషన్‌లో పలు ఫిర్యాదుదారులు ఇక దొరికేనా అంటూ చేతులు ముడుచుకున్నవారు లేకపోలేదు. వరుస చోరీలతో రైతులు,ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పోలీసుశాఖ నిఘా పూర్తిగా వైఫల్యం చెందుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలోని వి రావిగుంట,వణుదుర్రు, ఊటుకూరు, వాడవల్లి, నారాయణ పురం, ముదినేపల్లి మెకానిక్ షెడ్‌లో ఇంజన్ సామాన్లు, సింగరాయపాలెంలో నీళ్ల మోటార్లు,వడాలిలో గొర్రెలు నిత్యం వరస దొంగతనాలతో బెంబేలెత్తిస్తున్నారు.సిసి కెమెరాల పుటేజులు పరిశీలనలో ఉన్నట్లు ఆ దర్యాప్తుతోనే నిఘా పెంచామని పోలీసులు తెలుపుతున్నారు. రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేయాలని అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించాలని త్వరగా తమ కేసులను చేధించి రికవరీ అయ్యేలా పోలీసులు చర్యలు ముమ్మరం చేయాలని బాధితులు , ప్రజలు కోరుతున్నారు.

# ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం తీర్పు పట్ల హర్షం



**తాడేపల్లి/ఏలూరు,మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు ఎస్సీ,ఎస్టీ ఏబిసిడి వర్గీకరణ అనుకూలంగా జడ్జిమెంట్ ఇచ్చినందుకు దేశవ్యాప్తంగా ఇది ఒక చరిత్ర అని నేషనల్ దళిత జేఏసీ చైర్మన్,న్యాయవాది పెరికె వరప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు. 30 సంవత్సరాల పోరాటంలో ఎంతోమంది అసువులు బాశారని, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘ పోరాట ఫలితంగా సుప్రీంకోర్టుఈతీర్పుఇవ్వటం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఇది ఒక చరిత్రని, ఈ రకమైన తీర్పు అవసరమని,ఎస్సీలందరూ ఐక్యంగా ఉండి మాల, మాదిగలు 59 ఉప కులాలు అన్నదమ్ములులాగా కలిసి మెలిసి ఉండి హక్కులు సాధించుకుందామని పెరికే వరప్రసాదరావు పిలుపునిచ్చారు. తాడేపల్లి దళిత జేఏసీ ఆఫీసులో జరిగిన సమావేశంలో నాయకులు ఇందుపల్లి సుభాషిణి, కారుమూరి పుష్పరాజ్ పాల్గొన్నారు.

# కూతురు జీవితం నాన్న కల, నాన్న కలే కనకమహాలక్ష్మి కథ

**– 'కలవారి కోడలు కనకమహాలక్ష్మి', ఆగస్టు 5 నుంచి జీ తెలుగులో సరికొత్త ధారావాహిక!**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్ట్‌తో సాగే సీరియల్ను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్ను అందించేందుకు సిద్ధమైంది. నిండు నూరేళ్ళ సావాసం, జగద్ధాత్రి, మా అన్నయ్య, మేఘసందేశం వంటి సీరియల్స్ ఆరంభం నుంచే అశేషప్రేక్షకాదరణ పొందుతున్న తరుణంలో మరో ఆసక్తికరమైన కథ, కథనం ప్రేక్షకులను అలరించేందుకు జీ తెలుగు అందిస్తున్న సరికొత్త సీరియల్ 'కలవారి కోడలు కనకమహాలక్ష్మి'. నమ్మకద్రోహానికి బలైన ఇద్దరు వ్యక్తుల జీవితమే ఇతివృత్తంగా తెరకెక్కుతున్న ఈ సీరియల్ ఆకట్టుకునే కుటుంబకథగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.తండ్రీకూతుళ్ల బంధం, భార్యాభర్తల అనుబంధం మధ్య




ఉద్వేగభరితంగా సాగే సరికొత్త సీరియల్ 'కలవారి కోడలు కనకమహాలక్ష్మి' ఆగస్టు 5న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటలకు, మీ జీ తెలుగులో మాత్రమే! కూతురు భవిష్యత్తు కోసం ఆరాటపడే తండ్రి, ఆయన సంతోషం కోసం పాటుపడే కూతురు, తండ్రి కోరికను గౌరవించడం తప్ప మరో కల లేని కనకమహాలక్ష్మి కథే ఈ సీరియల్. తండ్రి కోరికమేరకు డిగ్రీ పూర్తి చేసిన కనకమహాలక్ష్మి ఓ దుష్టపన్నాగానికి బలైపోతుంది. అదే ఆమె జీవితాన్ని తలకిందులు చేస్తుంది. మరోవైపు బాధ్యతాయుతమైన కొడుకుగా ఉన్న విష్ణు విహారి జీవితం నమ్మకద్రోహానికి బలవుతుంది. విష్ణు విహారిని కలుసుకున్న కనకమహాలక్ష్మి జీవితం అనుకోని మలుపు తిరుగుతుంది. అనూహ్యంగా జరిగే వివాహంతో ఇద్దరి జీవితాలు ముడిపడతాయి. ప్రేమ, పెళ్లి, విధి నడుమ సాగే కథ ఉత్కంఠరేపే మలుపులతో ఆకట్టుకుంటుంది.విధిని ఎదిరించికనకం, విష్ణు వారి జీవన ప్రయాణంలోని అడ్డంకులను ఎలా ఎదుర్కొంటారు? అనేది తెలియాలంటే కలవారి కోడలు కనకమహాలక్ష్మి సీరియల్ తప్పకుండా చూడాల్సిందే!

# మాధవాయిపాలెం ఫెర్రీ టోల్స్ తగ్గింపు



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల మండల పరిషత్తుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న మాధవాయిపాలెం ఫెర్రీ టోల్స్ వసూలు పాట ధరను తగ్గిస్తూ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా పరిషత్ సీఈఓకు తీర్మానాన్ని పంపింది. ఈ మేరకుగురువారం ఎంపీపీ మైలబత్తుల సోనీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.గతంలోప్రభుత్వం నిర్ణయించిన ధరకు వేలం నిర్వహించేందుకు ప్రయత్నించగా ఎవరు ముందుకు రాకపోవడంతో పాట ధరను తగ్గించాలని జేఏసీ నిర్ణయించింది. సమావేశంలో ఎంపీపీ సోనీ, సఖినేటిపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వి మల్లికార్జునరావు, నరసాపురం ఎంపీడీవో వీ.కే.వీరభద్రరావు, ఎంపీడీవో సఖినేటిపల్లి పీ.వీ. సత్య నారాయణ, నరసాపురం డిఎల్‌పిఓయు ఎస్ ఎస్ శ్రీనివాస్, అమలాపురం డిఎల్‌పిఓ పి బొజ్జిరాజు,నరసాపురం జడ్పిటిసి బొక్కరాధాకృష్ణ,సఖినేటిపల్లి జడ్పిటిసి అన్నపూర్ణ పాల్గొన్నారు.